మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 20.9.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 86 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


తదియ

శుక్రవారం, సూర్యోదయం: 6-05, సూర్యాస్తమయం: 6-14. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద మాసం కృష్ణ పక్షం తిథి: తదియ రాత్రి 9-15 వరకు. నక్షత్రం: అశ్విని రాత్రి 2-43 వరకు. వర్జ్యం: రాత్రి 11-09 నుంచి రాత్రి 12-34 వరకు. రాహుకాలం: ఉదయం 10-38 నుంచి పగలు 12-09 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-31 నుంచి ఉదయం 9-19 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-33 నుంచి పగలు 1-21 వరకు. అమృతకాలం: రాత్రి 8-16 నుంచి రాత్రి 9-42 వరకు.

## మరణం చివరి చరణం కాదు!




చావు తర్వాత కూడా మూడో దశ ఉంది

జీవి మరణించినా ప్రాణంతోనే కణాలు

పరిశోధనలో అమెరికా శాస్త్రవేత్తల గుర్తింపు › 12

నమస్తే తెలంగాణ నిపుణ — పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



## కౌలురైతుకు భరోసా ఇవ్వలేం

- పెట్టుబడి సాయంపై రైతు, కౌలురైతు తేల్చుకోవాలి
- ఎవరో ఒకరికే రైతు భరోసా
- కుండబద్దలు కొట్టిన మంత్రి తుమ్మల › 2
- మరో మ్యానిఫెస్టో హామీకి కాంగ్రెస్ సర్కారు మంగళం

## 2 నుంచి దసరా సెలవులు

- అక్టోబర్ 14 వరకు వరుసగా 13 రోజులు తాతీల్
- మళ్లీ అక్టోబర్ 15న పాఠశాలల పునఃప్రారంభం › 11

## స్తంభించిన 'మీ సేవ'

- డాటా కేంద్రంలో సాంకేతిక లోపం
- 10 రోజులుగా నిలిచిన సర్టిఫికెట్ల జారీ
- నష్టపోతున్న విద్యార్థులు, ఉద్యోగార్థులు › 7

## తిరుమల లడ్డూపై వివాదం › 11

- గతంలో తయారీలో జంతు కొవ్వు వాడారన్న బాబు
- చంద్రబాబు వ్యాఖ్యలు దుర్మార్గం
- కుటుంబంతో సహా ప్రమాణానికి సిద్ధం : సుబ్బారెడ్డి
- బాబును దేవుడు క్షమించడు: భూమన కరుణాకర్‌రెడ్డి

## జానీమాస్టర్ అరెస్ట్


- గోవాలో అదుపులోకి › 11
- నేడు రాజేంద్రనగర్ కోర్టులో హాజరుపర్చనున్న పోలీసులు

## అక్టోబర్ 22న మహాధర్నా

ఆటో జేఏసీ సమావేశంలో నాయకుల నిర్ణయం › 7

## త్వరలో కరెంట్ షాక్!

- వినియోగదారులపై 1200 కోట్ల చార్జీల భారం!
- ఎల్‌టీ క్యాటగిరీలో రూ.10 నుంచి 50 వరకు ఫిక్స్‌డ్ చార్జీల పెంపు
- హెచ్‌టీ క్యాటగిరీలో ఫిక్స్‌డ్ చార్జీలతోపాటు బిల్లుల పెంపు
- టీజీఎస్ఈఆర్సీకి డిస్కంల ప్రతిపాదనలు › 11







రుణమాఫీ కాని రైతులు చేపట్టిన 'చలో ప్రజాభవన్'పై ప్రభుత్వం పోలీసులను ప్రయోగించింది. ఎక్కడికక్కడ ముందుగానే అరెస్టులు చేపట్టింది. గురువారం హైదరాబాద్‌లో పలువురు రైతులను అరెస్టు చేస్తున్న పోలీసులు

## ప్రజాభవన్ ముందు పోలీస్ కంచె

- ముట్టడి పిలుపుతో బలగాల మోహరింపు
- రైతులను అరెస్ట్ చేసి వ్యానులో తరలింపు
- అన్నదాతలను అడ్డుకోవడంతో ఉద్రిక్తత
- ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదంటూ రైతన్నల ఆగ్రహం › 2

# ఠాణాల్లో రైతు 'బందీ'

### రుణమాఫీ కోరితే రైతులపై ఉక్కుపాదం.. ఎక్కడికక్కడ అరెస్టులు

- రైతుల పోరుకు బీఆర్‌ఎస్ సంఘీభావం
- రైతులంటే సీఎంకు భయమెందుకు:కేటీఆర్
- ఆంక్షలు లేవంటూనే అరెస్టు చేస్తరా: హరీశ్
- రుణమాఫీ కోరితే సంకెళ్లా?: నిరంజన్‌రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 19 (నమస్తే తెలంగాణ): చేనులో ఉండాల్సిన రైతును కాంగ్రెస్ ప్రభుత్వం ఠాణాల్లో కుక్కింది. పట్నంలో సర్కార్‌ను కలుద్దామని బస్సు ఎక్కిన రైతన్నను పోలీసు జీపు ఎక్కించింది. పొలం పనుల్లో ఉండాల్సిన తమను పోరుబాట పట్టేలా చేసిందెవరు? రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఎగ్గొట్టిందెవరు? అని రైతాంగం నిలదీస్తున్నది. మరో వైపు రైతాంగానికి సంఘీభావం ప్రకటించిన బీఆర్‌ఎస్ పార్టీ నేతలను పోలీసులు ఎక్కడిక్కడ అరెస్టు చేశారు. అక్రమంగా అరెస్టు చేసిన రైతులను › 2వ పేజీలో

## బిగ్-బ్రదర్స్

'ఫ్యూచర్' ఫోర్త్ సిటీ.. ట్రేడింగ్!

# బెదిరింపులు!

### కుందారం భూ దందా.. వందల ఎకరాలు చెర!



- నయీం అనుచరులను దింపి రైతులకు బెదిరింపులు
- భూపోరాట నేల అజలాపురంలో నేడు అల్లకల్లోలం
- కొత్త్ర చౌరస్తా వేదికగా బేరసారాలు-ఒప్పందాలు
- రైతుల నుంచి ఇప్పటికే వందెకరాలకు పైగా కొనుగోలు
- 400 ఎకరాలే లక్ష్యంగా కొనసాగుతున్న సెటిల్‌మెంట్లు
- కుందారం సమీపం నుంచే ట్రిపుల్‌ఆర్ అలైన్‌మెంట్
- ఈ భూముల కోసమే 300 ఫీట్ల గ్రీన్‌ఫీల్డ్ రహదారి


ప్రత్యేక కథనం 3

రంగారెడ్డి జిల్లా వెల్దండ, మాడ్గుల మండలాల్లోని కుందారం భూములపై అరాచకకాండ రాజ్యమేలుతున్నది. మారిన ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్‌తో లబ్ధి పొందేందుకు వీలుగా 400 ఎకరాలను చెరపట్టడమే లక్ష్యంగా దళారీ దందా సాగుతున్నది. ఓ కీలకనేత సోదరులు, సంబంధీకులూ వీరిలో ఉన్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

'భూములిస్తారా.. మేమే లాక్కోవాల్నా' అని రైతులను బెదిరించి ఇప్పటికే అడ్డికి పావుసేరుగా వంద ఎకరాలు కొనేశారు. 'కబ్జా స్వాధీనపత్రం' అంటూ ప్రపంచంలో ఎక్కడా లేని పత్రాలపై సంతకాలు చేయించుకుని ప్రైవేటు ఒప్పందాలు చేసుకుంటున్నారు. నయీం అనుచరులను దింపి మాట వినని రైతులను బెదిరిస్తున్నారు. అజలాపురం నుంచి కుందారం తండా దాక ఇదే భయానక వాతావరణం! రైతుల నుంచి గ్రామస్తుల వరకు ఒకే భీతిల్లిన దృశ్యం!

(నమస్తే తెలంగాణ నెట్‌వర్క్)

అజలాపురం... దశాబ్దమున్నర కిందటివరకు సమైక్య రాష్ట్రంలో ఈ గ్రామం పేరు వింటేనే ఉలిక్కిపడే పరిస్థితి. చైతన్యానికి పెట్టింది పేరుగా ఉన్న ఈ గ్రామం అనతికాలంలోనే మావోయిస్టులకు అడ్డాగా మారింది. కమ్యూనిస్టులు చెప్పే భూ పోరాటాలకు నికార్సయిన వేదికగా నిలబడింది. ప్రాణత్యాగాలు చేసి భూపోరాట జెండాను రెపరెపలాడించింది. ప్రభుత్వ, అధికార యంత్రాంగం కదిలివచ్చి అధికారికంగా భూములను పంపిణీ చేసేదాకా అజలాపురం విశ్రమించలేదు. అలా వందలాదిమంది భూమిలేని నిరుపేదలకు భూ హక్కులు కల్పించిన ఈ అజలాపురం చుట్టుపక్కల గ్రామాలు ఇప్పుడు అల్లకల్లోలంగా మారాయి. నాడు పోరాడి సాధించుకున్న భూముల్లో నేడు దళారీ దందాల ప్రకంపనలు › 3వ పేజీలో



ఈ భూదందాకు సంబంధించిన వివరాలు మీ దగ్గర ఉంటే మాకు వాట్సాప్ చేయండి **91827 77711**




## ఈ ఊరు మాయమైతున్నది!

- గుడితండా గుండెపై ట్రిపుల్ ఆర్ పిడుగు..!
- ఆ పేరు ప్రస్తావిస్తేనే తండావాసుల కన్నెర్ర › 3
- పెద్దోళ్ల కోసం ఊరిని నాశనం చేస్తారా? అని ఆగ్రహం
- నెల రోజులుగా నిద్రపోతలేమని ఆవేదన

## ఆమనగల్లుకు 300 ఫీట్ల రోడ్డు!



- ఓఆర్‌ఆర్-ఆర్‌ఆర్‌ఆర్ లింకుకు రేడియల్ రోడ్ల ఏర్పాటుకు సర్కారు ప్రతిపాదన › 10
- 916 ఎకరాల భూ సేకరణకు ప్రణాళికలు
- అంత భారీ వెడల్పు రోడ్లెందుకన్న ప్రశ్నలు
- రియల్ ఎస్టేట్ ప్రయోజనాలేనన్న వాదనలు

## దొంగరాత్రి డ్రోన్ల సర్వే

- అర్ధరాత్రి వేళ పల్లెల మీదికి సర్వే డ్రోన్లు
- రైతులకు తెలియకుండా పొలాల్లో హద్దురాళ్లు
- జాగారం చేస్తున్న ట్రిపుల్-ఆర్ సమీప గ్రామాలు › 3



## గూండాగిరీకి పోలీసుల అండ

- రాష్ట్రం ప్రశాంతంగా ఉండాలనే ఓపిక పడుతున్నాం
- శాంతిభద్రతలు అదుపు తప్పడానికి కారణం సీఎం
- బీఆర్‌ఎస్ నేతలు, కార్యకర్తలపై దాడులు ఇకనైనా ఆపండి
- ఇప్పటికే చాలాసార్లు జరిగాయి.. 4 సార్లు ఫిర్యాదు చేశాం
- స్టేషన్లలో కాంగ్రెస్ నేతల పుట్టినరోజు వేడుకలా?
- మీడియాతో బీఆర్‌ఎస్ నేతలు జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి
- వరస ఘటనలపై డీజీపీకి మాజీమంత్రుల ఫిర్యాదు › 7

## గాంధీ దవాఖానపై నిజనిర్ధారణ కమిటీ



- నిపుణుల కమిటీ ఆధ్వర్యంలో అధ్యయనం చేస్తాం
- బాధ్యత గల ప్రతిపక్షంగా ప్రభుత్వానికి సూచనలిస్తాం
- మాతాశిశు మరణాలపై సర్కారు స్పందన అమానవీయం
- ప్రశ్నించిన వారిపై ఎదురుదాడి మాని చక్కదిద్దుకోవాలి
- ఒకవేళ బీఆర్‌ఎస్ ప్రైవేట్‌కు కొమ్ముకాసిఉంటే రాష్ట్రంలో తెల్లకోటు విప్లవం సాధ్యమయ్యేదా?: కేటీఆర్ › 7



తొర్రూరులోని ఎర్రకుంట

# అల్లుడా మజాకా!

- తొర్రూరులో ఎర్రకుంట అలుగు వివాదాస్పదం
- ఉన్నచోట కాకుండా స్థలం మార్చి నిర్మాణం?
- దీనివెనుక మతలబేంటని ప్రశ్నిస్తున్న రైతులు
- విల్లాల కోసమే నీటి మళ్లింపు అని అనుమానాలు
- ఎమ్మెల్యే అల్లుడితో ప్రాణభయమంటూ ఆరోపణలు
- తమ భూములు మునుగుతాయని ఆందోళన
- ఆరు రోజులుగా రైతు కుటుంబాల నిరసన




టెంటు వేసుకొని నిరసన తెలుపుతున్న బాధిత రైతులు

రంగారెడ్డి, సెప్టెంబర్ 19(నమస్తే తెలంగాణ)/ తుర్కయంజాల్: నిన్నమొన్నటి వరకు ఆదరువుగా ఉన్న ఆ నీటివనరే ఇప్పుడు కొందరి నిర్వాకం మూలంగా అక్కడి రైతుల పాలిట శాపంగా పరిణమించబోతున్నది. ఓచోట కట్టాల్సిన అలుగును మరోచోట కట్టడం వల్ల జీవనాధారమైన తమ పొలాలు నీట మునుగుతాయని బాధిత రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. కుంటలో నీటిని దారి మళ్లించడం వెనుక మతలబేంటని? స్థానిక రైతులు ప్రశ్నిస్తున్నారు. కుంట ఎగువ ప్రాంతంలో ఉన్న స్థానిక ఎమ్మెల్యే అల్లుళ్లకు సంబంధించిన పొలాలను ఎఫ్‌టీఎల్ పరిధి నుంచి తప్పించేందుకే చోటు మార్చి అలుగు నిర్మిస్తున్నారని ఆరోపిస్తున్నారు. విల్లాల నిర్మాణం కోసం తమ జీవితాలను పణంగా పెడుతున్నారని, అలుగు నిర్మాణం పూర్తయితే తమ పొలాలు ముంపునకు గురై జీవనాధారం కోల్పోతామని › 11వ పేజీలో

## కేసీఆర్ హయాంలో భారీగా కొలువుల సృష్టి

- స్వరాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు పెద్ద ఎత్తున తోడ్పాటు
- 40 ఏండ్లతో సమానంగా పదేండ్లలో ఉద్యోగాల కల్పన
- రాష్ట్రంలో భారీగా విస్తరించిన ఐటీ, ఆహార, ఔషధ పరిశ్రమలు
- ఎంఎస్‌ఎంఈ పాలసీ సందర్భంగా వెల్లడించిన ప్రభుత్వం
- 12 రంగాల్లో 40 ఏండ్లలో లభించిన ఉద్యోగాలు 67 లక్షలు
- ఇందులో పదేండ్లలో లభించిన ఉద్యోగాలు 30 లక్షలు



హైదరాబాద్, సెప్టెంబర్ 19(నమస్తే తెలంగాణ): పదేండ్లలో కేసీఆర్ సర్కారు భారీగా ఉద్యోగాలు సృష్టించిందనే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన నివేదికే స్పష్టం చేస్తున్నది. గత పదేండ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వ తోడ్పాటుతో ఐటీ, సేవల రంగంతోపాటు 12 ప్రధాన రంగాలు భారీగా విస్తరించిన విషయాన్ని ఈ నివేదిక కండ్లకు కట్టింది. గడచిన 40 ఏండ్లలో వచ్చిన ఉద్యోగాలతో సమానంగా గత పదేండ్లలో ఉద్యోగాలు లభించాయనే విషయాన్ని తాజా నివేదిక నిర్ధారిస్తున్నది. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమ (ఎంఎస్‌ఎంఈ) పాలసీని బుధవారం ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం.. రాష్ట్రంలో 12 ప్రధాన రంగాల్లో ఎంఎస్‌ఎంఈలు సాధించిన ప్రగతిని, కల్పిస్తున్న ఉద్యోగాల వివరాలను వెల్లడించింది. దీని ప్రకారం 12 › 7వ పేజీలో